క్లుప్తంగా

రేపు 'భూ భారతి'పై అవగాహన సదస్సు

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 21న మండలంలోని రైతులకు భూ భారతి పోర్టల్‌పై అవగాహన సదస్సు నిర్వహించను న్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కుందూ రుపల్లిలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో అవగహన కల్పించడం జరుగుతుందన్నారు. మండలం లోని రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఒకరి అరెస్ట్

భూపాలపల్లి అర్బన్: ప్లాటు కొనిస్తానని డబ్బు లు తీసుకొని మోసం చేసిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ నరేష్‌కు మార్ శనివారం తెలిపారు. సీఐ తెలిపిన వివ రాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఎల్ కమల మిత్రకు ప్లాటు కొనిస్తానని కరీంనగర్‌కు చెం దిన మహమ్మద్ సన ఉల్లా ఖాన్ రూ.3లక్షల తీసుకొని రెండు సంవత్సరాలు ప్లాటు కొనియ కుండా, డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బం దులకు గురి చేసినట్లు తెలిపారు. కమలమిత్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.

కేసు నమోదు

మొగుళ్లపల్లి: పాత కక్షలు మనుసులో పెట్టుకొని ఓ మహిళ ఇంటికి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తిం చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన యార అనంత్ గత సంవత్సరం ఓ యువతితో అసభ్యకరంగా ప్రవర్తించగా అత డిపై కేసు నమోదైంది. కాగా ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని శుక్రవారం రాత్రి ఆ యువతీ ఇంటికి వెళ్లి బలవంతంగా తలుపులు తీసి యువతి తల్లిపై అసభ్యకరంగా ప్రవర్తిస్తుం డగా ఇంట్లో ఉన్న తల్లికూతురు గట్టిగా అరవగా చుట్టుపక్కలా వాళ్లు గుమిగుడాడంతో వారిని చూసి పారిపోయాడు. ఈ మేరకు బాధిత మహిళ ఫిర్యాదు చేయగా కేసు నమోదు నిం దితుడి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

లారీ బోల్తా..



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం బొమ్మా పూర్ ఇసుక క్వారీ నుంచి వెళ్తున్న లారీ ప్రమాద శాత్తు శనివారం బోల్తా పడింది. లారీ లోడుతో ఇసుక నింపుకొని వెళ్తుండగా ఎస్ఎస్‌టీ రోడ్డు లో బోల్తా పడడంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



రేగొండ: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలోని దమ్మన్నపేట క్రాస్ వద్ద శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మడ్తపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సమ్మయ్య ద్విచక్రవాహనంపై పరకాలకు వెళ్తున్న క్రమంలో దమ్మన్నపేట క్రాస్ వద్ద భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో సమ్మయ్యకు తీవ్రగాయాలు కాగా 108లో ఎం జీఎంకు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

బావిలోపడి యువకుడి మృతి



సతీష్ (ఫైల్)

రేగొండ: బావిలోపడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై సందీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మం డలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన జాలిగపు సతీశ్ (26) ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల వల్ల మద్యానికి బానిసయ్యాడు. తాగిన మైకం లో శుక్రవారం గ్రామంలోని ఓ రైతుకు చెందిన వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. గమ నించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ



మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెం దిన రేషన్ డీలర్ విజయ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, జక్కు రాకేష్, తాజొద్దీన్, సదానందం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో?

- ప్రారంభంకాని కొనుగోలు కేంద్రాలు
- ఇబ్బందులు పడుతున్న రైతులు



మార్కెట్ ఆవరణంలో పోసిన ధాన్యం కుప్పలు

చిట్యాల: మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారం భిస్తారని రైతులు ఎదురు చూస్తున్నారు. వరి కోత లు కోసి రోడ్లపైనే ధాన్యం పోస్తున్నారు. మరి కొం త మంది రైతులు వ్యవసాయ మార్కెట్‌కు తీసుకు వచ్చి ఇక్కడే ఆరబోస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు ప్రతీ సంవత్సరం అలస్యంగానే ప్రారంభించి ఇబ్బంది పెడుతారని రైతులు ఆవేదనకు గురవుతు న్నారు. ఆరుగాలం కష్టపడి పంటలను పండిస్తే అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతుందని భయం తో జంకుతున్నారు. పొద్దంతా ఆరబోస్తు, రాత్రం తా కుప్ప పోస్తున్నామని రైతులు తెలుపుతున్నారు. ధాన్యం కొనుగోలు ఏర్పాటులో సంబంధిత అధికారులు జ్యాప్యం చేస్తున్నారని రైతులు వాపో తున్నారు. ఇప్పటికైనా త్వతగతిన కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించి తమను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై డీఆర్‌డీఓ నరేష్‌ను వివరణ కోరగా రెండు లేదా మూడు రోజుల్లో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



వారం రోజుల క్రితం ధాన్యాన్ని మార్కెట్ ఆవరణంలోకి తీసుకువచ్చా. రాత్రి వేళల్లో ధాన్యాన్ని కుప్పపోయటం, ఉదయం మళ్లీ ఎండబెట్టటం చాలా ఇబ్బం దికరంగా ఉంది. వర్షం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. వర్షాలకు ధాన్యం తడిస్తే మళ్లి ఇబ్బందే ఉంటుంది. సంబంధిత అధికారులు త్వరితగ తిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలి.

\- ముసాపూరి రవీందర్, రైతు చిట్యాల

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న కావ్య

చిట్యాల: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ కొరుకోప్పుల కావ్య అన్నారు. మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో గ్రామస్తులతో కలిసి ప్రధానోపాధ్యాయడు కృష్ణ బాడిబాట కార్యక్రమం లో భాగంగా శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కావ్య హాజరై మాట్లా డారు. ప్రైవేట్ పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠ శాలే ముద్దు అనే సంకేతంతో ముందుకు పోవాల నానరు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు పుట్టపాక మహేందర్, సూర నరేందర్, దొంతి రాంరెడ్డి, సంతోష్, అశోక్, శ్రీనివాస్, రాజు, సాంబమూర్తి పాల్గొన్నారు.

శాంతి, కృపకు మార్గదర్శకుడు ఏసు



సిలువ విజయయాత్ర నిర్వహిస్తున్న పాస్టర్లు

కాటారం: సమాజంలో శాంతి, కృపకు ఏసుప్ర భువు, ఆయన బోధనలు మార్గదర్శకంగా నిలుస్తా యని కాటారం డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు డేవిడ్ మార్క్ అన్నారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సంద ర్భంగా కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వ ర్యంలో శనివారం మండల కేంద్రంలో సిలువ విజయ యాత్ర నిర్వహించారు. ప్రధాన కూడలిలో క్రైస్తవ మతస్తులు ఏసు కీర్తనలు చేస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా పాస్టర్ డేవిడ్ మార్క్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు ప్రభువు 2000 సంవత్స రాల పూర్వం సిలువ వేయబడి మూడో రోజున తిరిగి లేచారని పేర్కొన్నారు. అనంతరం ఏసు ప్రభువు మానవులకు పాపక్షమాపణ, శాంతి, నిత్య జీవనం, రక్షణ, సమాధానమును ప్రసాదించుటకు వచ్చిన దేవుడిగా నిరూపించుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లో పాస్టర్లు ఆదాము, బన్సీలాల్, ప్రకాశ్, ఐజాక్, జీవరత్నం, బ్రదర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



ములుగు: అవగాహన కల్పిస్తున్న స్టేషన్ ఫైర్ అధికారి కుమారస్వామి

ములుగు: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండా లని ములుగు ఫైర్ స్టేషన్ అధికారి కుమారస్వామి సూచించారు. ఈ మేరకు అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో బాలాజీ సినిమా థియేటర్‌లో ఫైర్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు ఎలా జరుగు తాయి, జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివ రించారు. వ్యక్తిగత భద్రత కోసం పాటించాల్సిన నియమాలపై డెమో ద్వారా చూపించారు. ఈ కార్య క్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ సుధాకర్, డ్రైవర్ కమ్ ఆపరేటర్ సురేందర్, మహేందర్ పాల్గొన్నారు.

గ్యాస్‌పై అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసి డెన్షియల్ డిగ్రీ బాలికల కళాశాలలో అగ్ని ప్రమా దాలపై అవగాహన కార్యక్రమం అగ్నిమాపక సిబ్బంది కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ సత్తయ్య మాట్లాడుతూ.. ఎల్‌పీజీ గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు ఆర్పే పద్ధతులను వివ రించారు. విద్య సంస్థల్లో గానీ ఎక్కడ అగ్ని ప్రమా దాలు జరిగినా వెంటనే అప్రమత్తమై ప్రాణాలను కాపాడుకోవాలని, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. ఫైర్ సెఫ్టీ పరికరాలను అందుబాటు లో ఉంచుకోవాలని తెలిపారు. ఏదైనా ప్రమాదాలు వస్తే 101కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఐటీడీఏలో ఈఎస్ఎస్ రద్దు?



ఏటూరునాగారంలోని ఐటీడీఏ కార్యాలయం

ఏటూరునాగారం: స్వయం ఉపాధితో ఎదగాలని గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఎకనామికల్ సపోర్ట్ స్కీం(ఈఎస్ఎస్)ను రద్దు చేసినట్లు సమాచారం. గత ప్రభుత్వాలు అడపతడప ఈఎస్ఎస్ కింద యూనిట్లను ఇస్తూ అభివృద్ధిలోకి తెచ్చేది. ఇప్పుడు ఆ స్కీంను రద్దు చేయడంతో గిరిజనులు బెంబేలు ఎత్తుతున్నారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీ డీఏ) ద్వారా నిరుపేదలైన గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి కింద బతుకు దెరువును చూపిం చేందుకు 25 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎకనామికల్ సపోర్ట్ స్కీంను నిలిపివేయడంతో నిరుద్యోగులు, యూనిట్లు మంజూరైన లబ్ధిదారులు సైతం దిగ్భ్రాం తికి గురవుతున్నారు. వారికి యూనిట్ మంజూరు అయినట్లు మేసేజ్‌లు వస్తున్నాయే తప్పా బ్యాంక్ ఖాతాలో సబ్సిడీ జమ అయినట్లు ఎలాంటి మేసేజ్ రాకపోవడంతో వారికి ఆ యూనిట్ అందకుండా పోతుంది. ఈఎస్ఎస్ కింద సుమారు 175 యూనిట్లను అందజేసేవారు. ఫొటోగ్రఫీ, టెంట్ హౌజ్, భవన నిర్మాణ రంగం, ఇటుకల తయారీ ఇలా అనేక రకాల స్వయం ఉపాధిని కల్పించి సబ్సిడీని అందించే వారు. 60 శాతం ప్రభుత్వం ట్రైకార్ ద్వారా ఐటీడీఏను బ్యాంక్‌లకు నిధులు ఇవ్వగా 30 శాతం సబ్సిడీ ఉండగా పది శాతం లబ్ధిదారుడు చెల్లించే విధంగా ఈఎస్ఎస్ నడిచేది. గత ఐదేళ్ల నుంచి ఈఎస్ఎస్‌కు ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌ను కేటాయించడం లేదు. 2023 ఆగస్టు 19వ తేదీన మంజూరు అయిన నిధులు సైతం లబ్ధిదారుడి అకౌంట్లలో పడలేదు. 2022-23లో 6443 యూనిట్లు ఇచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారు. ప్రభుత్వం ఎలాంటి బడ్జెట్ కేటాయించకపోవడంతో ఎంపికైన వారికి సైతం ఒక్క రూపాయి కూడా రాలేదు. ఇక 2023-24, 2024-25లో ఒక్క యూనిట్ కూడా మంజూరు చేయకపోవడం గమనార్హం. ఐటీడీఏను ప్రభుత్వా లు ఎలాంటి నిధులు స్వయం ఉపాధి కింద ఇవ్వ కుండా మరుగున పడేసింది. దీంతో గిరిజన ప్రజలు నిరాశకు గురయ్యారు. నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం అయినా గిరిజనుల్లో వెలుగు నింపుతుందా అనే అనుమా నాలు తావిస్తున్నాయి.

వేట పరికరాలు స్వాధీనం

ఏటూరునాగారం: మండలంలోని రాయబంధం, ఐ లాపురం, మల్యాల, కొమురంభీం నగర్, రేగులగూ డెం 1, 2, మల్యాల, షాపెల్లి, చింతలపాడు గొత్తికో యగూడాల్లో అటవీశాఖ అధికారులు శనివా రం ఆ కస్మికంగా తనిఖీ చేశారు. పలువురి వద్ద నుంచి పెద్ద ఎత్తున ఇనుప తీగలు, ఉచ్చులు, బాణాలు, విల్లం బులు, వేటకు ఉపయోగించే పరికరాలను స్వా ధీనం చేసుకున్నారు. అనంతరం మండలకేంద్రంలో ని అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ అబ్దుల్ రె హమాన్ విలేకర్లతో మాట్లాడారు. అడవుల్లో కొంత మంది వేటగాళ్లు అటవీ జంతువులను క్రూరంగా వే టాడడం మానుకొని అటవీశాఖ కల్పించే ఉపాధిని పొందాలన్నారు. అటవీ జంతువులను వేటాడితే అన్ని రకాల ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలు, ఆధా రాలను రద్దు చేయిస్తామన్నారు. ఇప్పటికైనా వన్య ప్రాణుల వేటను మానుకోవాలని సూచించారు.

మరమ్మతు పనులు



మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

మల్హర్: మండలంలోని కొయ్యూరు నాగులమ్మ అటవీ ప్రాతంలో చెడిపోయిన 33కేవీ లైన్‌కు విద్యుత్ శాఖ అధికారులు శనివారం మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కొయ్యూరు అటవీ ప్రాతంలో గుర్తు తెలియన వ్యక్తు లు వేసిన నిప్పుతో చెలరేగిన మంటలు కారణంగా 33 కేవీ లైన్ తెగింది. దీంతో తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో 4 గం టల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్ప డింది. విద్యుత్‌శాఖ ఇన్‌చార్జ్ ఏఈ శేఖర్, సిబ్బంది 33 కేవీ లైన్‌కు మరమ్మతులు చేపట్టి గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

త్రివేణి గెస్ట్‌హౌస్‌లో పీఠాధిపతుల బస

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు నిర్వహించే సరస్వతి నది పుష్కరాలకు వివిధ రాష్ట్రాల నుంచి రానున్న పీఠా ధిపతులకు కాళేశ్వరం దేవస్థానానికి సంబంధించిన త్రివేణి గెస్ట్‌హౌస్‌లో బస చేయనున్నారు. 12 రోజుల పాటు సుమారు 10 మంది వరకు వివిధ పీఠాధిపతులు తరలి వచ్చి సరస్వతినది పుష్కర స్నానాలు చేయనున్నారు. ఇప్పటికే వారికి సంబం ధించిన వివరాలు దేవస్థానం అధికారులకు చేరాయి. దీంతో త్రివేణి గెస్ట్‌హౌస్‌ను వారికి అనుగు ణంగా మార్పులు చేర్పులు చేయనున్నారని తెలిసిం ది. 12 రోజుల పాటు పీఠాధితుల రాక, వారి ప్రవ చనాలతో ఆధ్యాత్మిక శోభ నెలకొననుంది.

విద్యుత్ లైన్ల మరమ్మతుకు నిధుల మంజూరు



అధికారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి అర్బన్: మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలో 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుకు ప్రభు త్వం నిధులు కేటాయించింది. పట్టణంలోని వివిధ కాలనీల్లో ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్లు ప్రమాదకరం గా ఉండటంతో వాటిని మార్చాలని కాలనీలో ప్రజలు, మాజీ వార్డు కౌన్సిలర్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు రూ.4.72లక్షల నిధులు కేటాయించి చెక్కును శనివారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు విద్యుత్‌శాఖ అధికారులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పార్టీ నాయకులు కిషన్, కురిమిళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, కరుణాకర్, మహేష్, తిరుపతి పాల్గొన్నారు.

సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి



మాట్లాడుతున్న కరస్పాండెంట్ మారుతి

భూపాలపల్లి అర్బన్: విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోని ఇస్రోలో ప్రవేశంపొందే విధంగా చదు వుకోవాలని సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ మారుతి తెలిపారు. సింగరేణి ఉన్నత పాఠశాలలో ఇస్రో తొలి శాటిలైట్ అయినా ఆర్యభట్ట స్వర్ణోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ అధ్యక్షత నిర్వ హించిన ఈ సమావేశానికి మారుతి హాజరై విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి అంతరిక్ష పరిశోధనలలో భారతదేశం ప్రపంచంలో ఐదవ స్థానంలో ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీ ల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్



నేలవాలిన మొక్కజొన్నను పరిశీలిస్తున్న నాయకులు

రేగొండ: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతు లకు వెంటనే పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను శనివారం పరిశీలించి మాట్లాడారు. ఎన్నికలకు ముందు రైతులను అభివృద్ధి చేస్తామని, అధికారం లోకి వచ్చిన తర్వాత మొండి చేయి చూపారని అన్నారు. ఇప్పటి వరకు రైతులకు పూర్తిగా రుణమా ఫీ, రైతుబంధు అమలు చేయలేదని విమర్శించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎక రానికి రూ.50 వేలు పరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు బండి రమేశ్, అనూ ష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు తరలిరావాలి

గోవిందరావుపేట: వరంగల్‌లో ఈనెల 27న నిర్వ హించే రజతోత్సవ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శనివారం బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హరిబాబు హాజరై మాట్లా డారు. 2021 ఏప్రిల్ 27న కేసీఆర్ పదవికి రాజీనామా చేసి పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కంపాటి కృష్ణ, ఆలూరి శ్రీనివాస్‌రావు, వెలిశాల స్వరూప, హనుమంతరావు, మహన్ రాథోడ్, భూరెడ్డి మధు, బత్తుల రాణి, చుక్క గట్టయ్య, రమేశ్, శ్రీనివాస చారి, లింగయ్య, కొం రయ్య, రాజశేకర్, వెంకట్రాం, అంజమ్మ, ఇంద్రా రెడ్డి, రాజాలు, ఐలయ్య ఉన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

వెంకటాపురం(ఎం): మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసు కొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహ సీల్దార్ గిరిబాబు పిలుపునిచ్చారు. శనివారం మండ లంలోని రామాంజాపూర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేం దుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. రామాంజాపూర్‌లో 429 దరఖాస్తులు, వెంక టాపురం మండల కేంద్రంలో 498 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. 21న నల్లగుంట, లక్ష్మీదేవిపే టలో సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కాటారం: పోషకాహారం ప్రాముఖ్యతను వివరిస్తున్న సూపర్‌వైజర్ వీణ

- సీడీపీఓ రాధిక

మల్హర్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉం టామని ఐసీడీఎస్ మహదేవపూర్ సీడీపీఓ రాధిక అన్నారు. మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం మం డల స్థాయి పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ.. గర్భి ణులు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారం తీసు కో వాలని అన్నారు. అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, రెండు సంవత్సరాల పిల్లల కు అక్షరాభ్యాసం, కిషోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, వైద్యాధికారి వినయ్‌భాస్కర్, అంగన్ వాడీ సూపర్ వైజర్, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: అన్నప్రాసన చేస్తున్న సిబ్బంది

పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి

కాటారం: గర్భిణులు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసీడీఎస్ గంగారం సెక్టార్ సూపర్‌వైజర్ వీణ అన్నారు. కాటారం మండలం గంగారం నాలుగో అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివా రం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారం, రక్తహీనత, గర్భిణులు తీసుకోవాల్సి న జాగ్రత్తలు హ్యాండ్‌వాష్‌పై అవగాహన కల్పిం చారు. పోషక ఆహారపదార్థాలు తయారు చేసి ప్రద ర్శించారు. అనంతరం ఆరు నెలలు నిండిన పిల్ల లకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, ఏఎన్ఎం మనోరమ, ఆయా పద్మ, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలిక లు పాల్గొన్నారు.

టేకుమట్ల: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ అన్నారు. శనివారం మండలంలోని సోమనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగం గా గర్భిణులు, పిల్లల ఎత్తు, బరువును కొలిచారు. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ.. గర్భిణులు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసు కోవాలన్నారు. అనంతరం అన్నప్రాసన కార్య క్రమం చేశారు.



మల్హర్: అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ రాధిక

విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ



చిట్యాల: మండలంలోని ఏలేటిరామయ్యపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధా నోపాధ్యాయుడు మారం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు విద్యార్థుల తో శనివారం పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల చైర్మన్ ఉమా, ఉపాధ్యాయుడు చక్రపాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.